సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం : 21 : ఏప్రిల్ : 2024



ప్రత్యామ్నాయం 1271

జీపీటీ 5204 రకానికి ప్రత్యామ్నాయంగా ఎంటీయూ 1271 వరి వంగడాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని పరిశోధనా సంచాలకులు ఆదేశించారు. 8లో ▸



71 వేల టన్నుల ధాన్యం కొనుగోలు

పశ్చిమగోదావరి జిల్లాలో 223 రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 71 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జేసీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. 8లో ▸



తేనెటీగల దాడి

విస్సాకోడేరు పంచాయతీ వంకాయల పాలెంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో 11 మందికి గాయాలయ్యాయి. 8లో ▸

పొత్తుల చెంత.. నేర చరిత

కేసుల్లో ఘనాపాఠీలు

- పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మలపై 25 కేసులు
- గూడెంలో బొలిశెట్టి బెదిరింపుల చిట్టా
- తణుకులో తక్కువేమీ కాదంటున్న ఆరిమిల్లి
- పితానిపై విధులకు ఆటంకం కేసు
- అఫిడవిట్‌లో వెల్లడించిన టీడీపీ, జనసేన అభ్యర్థులు



సాక్షి, భీమవరం: వారికి ప్రభుత్వ ఉద్యోగులంటే అలుసు.. ప్రజలంటే చులకన.. వారు చెప్పినట్టు చేయకుంటే 'ఏమనుకుంటున్నావు.. ఏం చేస్తానో తెలుసా' అంటూ బెదిరింపులకు దిగుతుంటారు.. పోలీసులైనా, ఉన్నతాధికారులనైనా నోటికొచ్చినట్టు దుర్భాషలాడతారు.. నానాయాగీ చేసి తమ దారికి తెచ్చుకోవాలని చూస్తారు.. ఇది జిల్లాలోని పలువురు టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థుల తీరు. నామినేషన్ల సందర్భంగా వారు దాఖలు చేసిన అఫిడవిట్లలోని కేసులు వారి వైఖరిని తేటతెల్లం చేస్తున్నాయి.

శాంతిభద్రతలకు విఘాతం.. నిమ్మల నైజం

ప్రజల్లో హైప్ కోసం ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించడం, వారితో దురుసుగా ప్రవర్తించడం, విధులకు ఆటంకం కలిగించడంలో పాలకొల్లు టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ముందుంటారు. నిరసనలు, ఆందోళనల పేరిట ఆయన చేసే విన్యాసాలకు కొదవే ఉండదు. కోవిడ్ ఆంక్షలు అమలులో ఉన్న సమయంలోనూ తన ప్రచార ఆర్భాటం కోసం వైరస్ వ్యాప్తి చేసేలా వ్యవహరించినందుకు ఆయనపై పలు కేసులు నమోదయ్యాయి. అఫిడ్‌విట్‌లో పేర్కొన్న వివరాలు మేరకు రామానాయుడుపై 25 కేసులు ఉండటం గమనార్హం. శాంతిభద్రలకు విఘాతం రానియ్యకుండా పోలీసుల ముందస్తు అరెస్టులకు సంబంధించిన కేసులు పది వరకు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తించడానికి సంబంధించి ఆరు వరకు కేసులున్నాయి. ఒక ఎస్సీ, ఎస్టీ కేసు, మిగిలినవి ఆందోళనలు, కోవిడ్ ఆంక్షల ఉల్లంఘన కేసులు ఉన్నాయి. యలమంచిలి పీఎస్‌లో క్రైం నంబర్ 106/2023లో 143, 341, 332, 353, రెడ్ విత్ 149 ఐపీఎస్ సెక్షన్లు, పాలకొల్లు టౌన్ పీఎస్ వద్ద క్రైం నంబర్ 295/2022లో 323, 506 (2), ఎస్సీ ఎస్టీ యాక్ట్, ఉండి పీఎస్‌లో క్రైం నంబర్ 276/2022 కింద 188, 341, 353, 332, 143, 144, 147, 148, రెడ్ విత్ 149, చిత్తూరు జిల్లా కుప్పం పీఎస్‌లో క్రైం నంబర్ 324/2021లో 143, 147, 353, 427, రెడ్ విత్ 149, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పీఎస్‌లో క్రైం నంబర్ 221/2020లో 143, 353, 188, 269, 270, పాలకొల్లు పీఎస్‌లో క్రైం నంబర్ 257/2019లో 353, రెడ్ విత్ 341 సెక్షన్లు కింద కేసులు నమోదై ఉన్నాయి. ఆస్తుల వివరాలకొస్తే తనతో పాటు భార్య సూర్యకుమారి, కుమారుడు దరహాస్, కుమార్తె శ్రీజ పేరిట రూ.7.68 కోట్ల విలువైన స్థిర, రూ.1.82 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్టు చూపించారు. అలాగే రూ.74,135 పంట రుణం ఉంది.

బొలిశెట్టి.. బెదిరింపుల్లో ఆయనే సాటి

తన మాట వినని వారిని బెదిరించి భయభ్రాంతులకు గురిచేయడంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేరొందారు. పేకాట, పోలీసుల అదుపులో ఉన్న తన వాళ్లను విడిచిపెట్టాలని పోలీసులను బెదిరించడం, సరిహద్దు స్థలాన్ని దక్కించుకోవాలన్న ఆలోచనతో గోడకూల్చి యజమానులను భయభ్రాంతులకు గురిచేయడం తదితర ఘటనలపై తాడేపల్లిగూడెంలో ఆయనపై నాలుగు కేసులు ఉన్నాయి. క్రైం నంబర్ 692/2021లో 506, 109, రెడ్‌విత్ 149 ఐపీసీ, క్రైం నంబర్ 42/2020లో 353 ఐపీసీ, క్రైం నంబర్ 1/2012లో 448, 427, 323, 506, రెడ్ విత్ 34 ఐపీసీ, క్రైం నంబర్ 69/2010లో ఏపీ గేమింగ్ యాక్ట్ 1974 కింద కేసులు ఉన్నాయి. వీటిలో ఒక కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయినా దర్యాప్తు సమయంలో తనపై చార్జిషీట్ దాఖలు చేయలేదని చూపించారు. ఆస్తుల విషయానికి వస్తే తనతో పాటు భార్య అనురాధ, కుమారుడు రాజేష్‌కు సంబంధించి రూ.9.30 కోట్ల విలువైన స్థిరాస్తులు, రూ.18.51 కోట్ల చరాస్తులు, రూ.18.69 కోట్ల రుణం ఉన్నట్టు చూపించారు.

కోట్లున్నా.. సొంత కారు లేని పితాని

ఆచంటలో టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణపై కాకినాడ వన్‌టౌన్, పెనుమంట్ర పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదై ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించడం, దాడి ఘటన, పబ్లిక్ న్యూసెన్స్ ఘటనలకు సంబంధించి పెనుమంట్ర పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 77/2014లో 188 ఐపీసీ, కాకినాడలో క్రైం నంబర్ 100/2022, 143, 290, 353 రెడ్ విత్ 149 ఐపీసీ కింద కేసులు ఉన్నాయి. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు, కిలోల కొద్దీ బంగారం ఉన్నా సొంతంగా ఆయనకు కారు లేకపోవడం గమనార్హం. పితాని, ఆయన భార్య అనంతలక్ష్మి వద్ద మొత్తం నాలుగు కిలోల బంగారం ఉంది. ఇద్దరి పేరిట రూ.4.28 కోట్ల చరాస్తులు, రూ.9.97 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. రూ.2.72 కోట్ల రుణం ఉన్నట్టు అఫిడవిట్‌లో చూపించారు.

ఆరిమిల్లిపై ఏడు కేసులు

తణుకు టీడీపీ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణపై ఏడు కేసులు ఉన్నాయి. నాలుగు కేసులు ముందస్తు అరెస్టులు కాగా ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించిన ఘటనకు సంబంధించి తణుకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 37/2024లో 186, 353, 143, రెడ్ విత్ 149 సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. నిబంధనలకు విరుద్ధంగా సమావేశాల నిర్వహణపై తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు ఉన్నాయి. తనతో పాటు భార్య కృష్ణతులసి పేరిట రూ.10.45 కోట్ల విలువైన చరాస్తులు, రూ.18.52 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉండగా రూ.1.26 కోట్ల రుణం ఉన్నట్టు చూపించారు.

హోం ఓటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

కలెక్టర్ సుమిత్‌కుమార్



భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామని, ప్రత్యేకంగా హోం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 85 ఏళ్ల పైబడి వృద్ధులు, దివ్యాంగులు, కోవిడ్ బాధితులు ఇంటి వద్ద నుంచే ఓటు వేయవచ్చని పేర్కొన్నారు. వీరు బీఎల్ఓల ద్వారా ఫారం 12డీను సోమవారం వరకు స్వీకరించాలన్నారు. వాటిని ఆమోదించిన పిదప వచ్చే నెల 33 నుంచి 5 వరకు ప్రత్యేక బృందాల ద్వారా వారి ఇంటి వద్దే ఓటు వేయించుకొని స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వారు 7,641 మంది ఉండగా ఇప్పటివరకు 267 మంది, దివ్యాంగులు 19,232 మంది ఉండగా ఇప్పటివరకు 262 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వీరు ఓటు వేసేలా అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు బృందాల చొప్పున ఏర్పాటుచేశామన్నారు.

పోస్టల్ బ్యాలెట్ : ఎన్నికల విధులకు హాజరైన ఉద్యోగులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, నాన్ గవర్నమెంట్ ఉద్యోగులు, డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, వీడియోగ్రాఫర్లు తదితర 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించామని కలెక్టర్ తెలిపారు. వీరు ఈనెల 26లోపు ఫారం–12 పూరించి రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని సూచించారు. వీరికి వచ్చేనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగు సౌకర్యం కల్పించామన్నారు.

సర్వీసు ఓటర్లు : ఆర్మీ, ఇతర మిలటరీ సర్వీసుల్లో పనిచేసే సర్వీసు ఓటర్లకు ఈటీపీబీఎంఎస్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని అన్నారు.

న్యూస్‌రీల్

ఎన్నికల వ్యయంపై అవగాహన తప్పనిసరి



అధికారులకు అవగాహన కల్పిస్తున్న వ్యయ పరిశీలకుడు మోహల్ అగర్వాల్

పెనుగొండ: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అసెంబ్లీ ఎన్నికల వ్యయ పరిశీలకుడు మోహల్ అగర్వాల్ అన్నారు. శనివారం ఆచంట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులకు ఆయన సూచనలు చేశారు. అవగాహనతో పాటు ఖర్చుల రిజిస్టర్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను అనుసరించి కార్యాచరణ రూపొందించాలన్నారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఖర్చుల పరిశీలనపై అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నామినేషన్ల సందర్భంగా ఆయా పార్టీలు నిర్వహించిన ర్యాలీల వీడియోలను పరిశీలించారు.

సూక్ష్మస్థాయిలో నిఘా

నియోజకవర్గ స్థాయి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల ప్రచారాలపై సూక్ష్మస్థాయిలో నిఘా పెట్టాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ వి.స్వామినాయుడు అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నిఘాలో ఉన్న 11 వీడియో బృందాలు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నామినేషన్ వేసిన రెండు ప్రధాన పార్టీలు చేసిన ర్యాలీల సమాచారాన్ని అకౌంటింగ్ బృందానికి ఇవ్వాలని ఆదేశించారు. మద్యం అమ్మకాలపైనా నిఘా పెట్టాలన్నారు. బ్యాంకుల్లో రోజువారీ లక్ష కంటే ఎక్కువ లావాదేవీలు జరిగితే, నెలవారీగా రూ.50 లక్షల కంటే ఎక్కువ జరిపిన వారి వివరాలను, రూ.10 లక్షలు, అంతకంటే ఎక్కువ డిపాజిట్లు, విత్ డ్రాయల్స్ వివరాల కోసం బ్యాంకర్లను కోరామన్నారు. రూ.40 లక్షలు మించి ఖర్చు చేస్తే అభ్యర్థిపై అనర్హత వేటు పడుతుందని స్పష్టం చేశారు.

అందుబాటులో గోనె సంచులు



ధాన్యాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జేడీ

దెందులూరు: జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ హబీబ్ బాషా అన్నారు. శనివారం దెందులూరు రైతు భరోసా కేంద్రాన్ని, రోడ్లపై ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. రైతు భరోసా కేంద్రంలో తేమ శాతం, ధాన్యం కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, గోనె సంచులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారావు, వ్యవసాయ అధికారి గద్దె రమేష్ ఉన్నారు.

22న టెన్త్ ఫలితాల విడుదల

ఏలూరు (ఆర్ఆర్‌పేట): 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి పరీక్షల ఫలితాలు ఈనెల 22న విడుదల చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల కమిషనర్ డి.దేవానంద రెడ్డి శనివారం తెలిపారు. ఏలూరు జిల్లాలో 32,355 మంది విద్యార్థులు పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఫలితాల్లో జిల్లా స్థానం మెరుగుపడే అవకాశం ఉందని విద్యాశాఖ అధికారులు అంటున్నారు.

ఎన్నికల ఖర్చుపై నిఘా

ఏలూరు(మెట్రో): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చును నిబంధనల మేరకు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షెరింగ్ జొర్డెన్ భూటియా, మేప్రమ్ గౌరవ్ మధుకర్, పి.కీర్తి నారాయణ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో అభ్యర్థుల ఎన్నికల వ్యయ నమోదుపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయం నమోదు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేస్తే అనర్హులవుతారని, వ్యయాలను రిజిస్టర్లలో నమోదు చేసి, రోజు వారీ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అదే రోజు అందించాలన్నారు. జిల్లాలో మద్యం అక్రమ రవాణాను నియంత్రించాలని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అభ్యర్థుల ర్యాలీలు, బహిరంగ సభలు, ఫ్లెక్సీ, బ్యానర్లు, వినియోగించు వాహనాలు తదితర అంశాలపై అభ్యర్థులు తెలియజేసిన వ్యయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకోవాలన్నారు. వ్యత్యాసాలుంటే నివేదికలో పొందుపర్చాలన్నారు. జిల్లా అదనపు ఎస్పీ స్వరూపరాణి మాట్లాడారు.

వంచకులను నమ్మొద్దు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్ల లబ్ధి పొంది, ఇప్పుడు పార్టీ మారి ప్రగల్భాలు పలుకుతున్న వంచకులను నమ్మొద్దని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం తదితర సేవల కోసం వేలాది సిఫార్సు లేఖలు రాయించుకుని ప్రయోజనం పొందిన వారు ఇప్పుడు వేరే పార్టీలో చేరిన అవకాశవాదులు అని విమర్శించారు. నియోజకవర్గంలో 1.50 లక్షల మందికి సిఫార్సు లేఖలు ఇచ్చామని, ఒక్క రూపాయి కూడా ఆశించలేదన్నారు. అలాగే కాంట్రాక్ట్ వర్కుల కోసం కూడా తనతో సిఫార్సు చేయించుకుని లక్షల రూపాయలు ఆర్జించిన వారు ఇప్పుడు జనసేనలో చేరి ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. గూడెం జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి గతంలో మున్సిపల్ చైర్మన్ పదవిలో ఉన్నా అభివృద్ధి చేయలేని అసమర్థడని మండిపడ్డారు. నల్లజర్ల మండలంలో దేవదాయ శాఖ భూములు అమ్మేసుకొని అరాచకాలకు పాల్పడిన వ్యక్తితో జతకట్టి పట్టణాన్ని అధోగతి పాలు చేసిన ఘనుడని ఎద్దేవా చేశారు. తాను రాష్ట్రవ్యాప్తంగా ఆలయ భూముల పరిరక్షణకు నిజాయితీగా పనిచేశానని చెప్పారు. తాను ఇప్పటివరకు వీకర్స్‌కాలనీ 3వ వార్డులో సుమారు రూ.30 కోట్ల ఖర్చుతో రహదారులు, పైపులైన్లు, ఆలయాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. ఎన్నికల్లో రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షురాలు బోణం విజయనిర్మల, పత్సమట్ల సావిత్రి, తెన్నేటి జగ్జీవన్, పెందుర్తి జీవన్‌కుమార్, కొట్టు బాలరాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆశ్రం'కు ఐఎస్‌ఓ గుర్తింపు

ఏలూరు రూరల్: ఏలూరులోని అల్లూరి సీతారామ రాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఆశ్రం)కు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్రైజేషన్ (ఐఎస్ఓ) గుర్తింపు దక్కినట్టు ఆశ్రం డైరెక్టర్ జి.రతీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఆశ్రంలో అందుబాటులోకి తెచ్చిన ప్రపంచస్థాయి సౌకర్యాలు, వైద్య సేవలు, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలు, శక్తి, పర్యావరణ అనుకూల వ్యవస్థకు ఐఎస్ఓ ఐదు సర్టిఫికెట్లు అందించిందన్నారు. రానున్న రోజుల్లో సేవలు, ప్రమాణాలు, నిర్వహణలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆశ్రం అత్యాధునిక వైద్యసేవలు, విద్యా ప్రమాణాలతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని ఆశ్రం సీఈఓ డాక్టర్ కె.హనుమంతురావు, మెడికల్ సూపరింటెండెంట డాక్టర్ శాంతయ్య, సీఓఓ ఎం.రాజరాజన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

చీఫ్ విప్ ముదునూరి



వేములదీవి వెస్ట్ గ్రామంలో ఓట్లు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని చీఫ్ విప్, నరసాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఆయన వేములదీవి వెస్ట్ సరుదుకొడప గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. తామంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నామని ప్రజలు స్వచ్ఛందంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే ఉందన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు మరోమారు అవకాశం ఇవ్వాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. తిరుమాని రామకృష్ణంరాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, తిరుమాని రామకృష్ణంరాజు, బండారు ఇస్సాకు, దొంగ మురళీకృష్ణ, నాయకులు ఉన్నారు.

హామీలను విస్మరించడం చంద్రబాబు నైజం

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను గెలవగానే విస్మరించారని, ఇది ఆయన నైజమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం నత్తారామేశ్వరం సచివాలయం పరిధిలోని గరువు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలంతా మరోమారు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, గూడూరి ఉమాబాలను ఎంపీ అభ్యర్థిగా గెలిపించి సీఎం జగన్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. గరువు, సాంబయ్య చెర్వుగట్టు ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, నత్తారామేశ్వరం, గరువు సర్పంచ్‌లు వెలగల ధర్మారెడ్డి, ముదునూరి నాగరాజు నాయకులు ఉన్నారు.

నిరంతరం ప్రజల్లోనే ఉంటా..

ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి



వృద్ధుడిని ఆత్మీయంగా పలకరిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి

పోడూరు: తనను పాలకొల్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కోసమే పనిచేస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. పెనుమదంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవ్వాతాతలు, మహిళలు, రైతులు, యువకులు, చిన్నారులను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం సాగించారు. ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. గత ఐదేళ్లలో సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారంతో ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మండల కన్వీనర్ పితాని చిన్నా, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సొసైటీ చైర్మన్ కొత్రపాటి వీరాస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, నాయకులు ఉన్నారు.

అన్నదాతలకు అన్నివిధాలా అండ

మంత్రి కారుమూరి



దువ్వలో యంత్రంతో వరి పంట కోస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్/ఇరగవరం: రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులంతా అండగా నిలవాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. శనివారం తణుకు మండలం దువ్వ, తేతలి, ఇరగవరం మండలంలోని కె.ఇల్లిందలపర్రు, గోటేరు, ఇరగవరం, కొత్తపాడు, కంతేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులను పంట పొలాల వద్ద కలిసి ఓట్లు అభ్యర్థించారు. గతంలో రైతులకు దళారుల బెడద ఉండేదని, తమ ప్రభుత్వంలో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. మోసాలను అరికట్టేలా ఆన్‌లైన్ విధానం అమలు చేస్తున్నామన్నారు. సీఎం జగన్ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. తాను సామాన్య రైతు బిడ్డనని, రైతు కష్టం తెలుసు అన్నారు. రైతులతో మమేకమై వారి సాదకబాధకాలు తెలుసుకోవడంతో పాటు కోత యంత్రంతో ఆయన వరి పంట కోయడం, ధాన్యం రాసుల నుంచి బస్తాలు పట్టడం, లారీల్లో ఎగుమతికి బస్తాలను మోయడం వంటి పనుల్లో సహకరించారు. నాడు చంద్రబాబు వ్యవసాయం దండగ అంటే సీఎం జగన్ పండగ చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తు నుంచి పంట విక్రయాల వరకూ అండగా నిలుస్తున్నారన్నారు. ఇరగవరం శివారులో ధాన్యం కొనుగోలులో ఇబ్బంది ఉందని రైతులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సివిల్ సప్లయిస్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడి తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, కె.ఇల్లిందలపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ దినేష్ రెడ్డి, సత్తి వెంకట రెడ్డి, జుత్తిగ కిషోర్, మండల ఇన్‌చార్జీ నూకల చిట్టిబాబు, నాయకులు ఆయన వెంట ఉన్నారు.

మూడో రోజు ఐదు నామినేషన్లు

భీమవరం (ప్రకాశంచౌక్): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మూడో రోజు నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. శనివారం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థిగా ఓలేటి నాగేంద్ర కృష్ణ (తణుకు) ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేసినట్టు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఆయన నామినేషన్ పత్రాన్ని భీమవరం కలెక్టరేట్‌లో సహాయ రిటర్నింగ్ అధికారి డీఆర్వో జె.ఉదయ భాస్కరరావుకు అందజేశారు. అలాగే పాలకొల్లు అసెంబ్లీ అభ్యర్థిగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పోలిశెట్టి శివ కృష్ణ ఒక సెట్టు, తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) పార్టీ తరపున మరపట్ల రాజు ఒక సెట్టు, తణుకులో స్వతంత్ర అభ్యర్థులుగా సజ్జ మురళీకృష్ణ, పుప్పల కుమారి ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారన్నారు. భీమవరం, నరసాపురం, ఆచంట, ఉండి నియోజకవర్గాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఇప్పటివరకు నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఆరుగురు అభ్యర్థులు ఎనిమిది సెట్ల నామినేషన్ల దాఖలు చేశారన్నారు. అలాగే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 25 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారని కలెక్టర్ తెలిపారు.

భీమవరం అభివృద్ధే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్. చిత్రంలో ఎంపీ అభ్యర్థి ఉమాబాల

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని త్రీటౌన్‌లో హౌసింగ్ బోర్డ్ కాలనీ, మారుతి నగర్, వేంద్ర కాలువ గట్టు వద్ద శనివారం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. 58 నెలల కాలంలో భీమవరం నియోజకవర్గ పరిధిలోని వీరవాసరం, భీమవరం మండలాలతో పాటుగా భీమవరం పట్టణాన్ని కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామన్నారు. 2053 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని పట్టణంలో పెరుగుతున్న జనాభాకు తాగునీటి ఇబ్బంది లేకుండా అమృత్ పథకంలో మూడో విడత కింద రూ.48 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. కేంద్రం, రైల్వే అధికారుల సహకారంతో పట్టణంలో అండర్ టన్నెల్స్‌ను నిర్మించుకోగలిగామన్నారు. బైపాస్ రోడ్డులో రైల్వేగేట్ వద్ద, కోడవల్లి రైల్వేగేట్ వద్ద, వీరవాసరం రైల్వేగేట్ వద్ద, నరసింహాపురం రైల్వేగేటు వద్ద అండర్ టన్నెల్స్ నిర్మాణానికి కృషిచేశామన్నారు. మరికొన్ని పనులు ప్రస్తుతం జరుగుతున్న నేపథ్యంలో వాటిని పూర్తి చేయాల్సి ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, మేడిది జాన్సన్, పెండ్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిర్లక్ష్యమా.. పట్టించుకోరా!

దెందులూరు మండలంలో కోడ్ అమలు తీరుపై విమర్శలు



గంగన్నగూడెం కో–ఆపరేటివ్ బ్యాంకు ఎదుట తెలుగుదేశం పార్టీ చిహ్నంకు ముసుగు వేయని దృశ్యం

దెందులూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో కోడ్ అమలులో అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గంగన్నగూడెంలో కో–ఆపరేటివ్ బ్యాంకు ఎదుట గోడకు పసుపురంగు, టీడీపీ చిహ్నం, ఎన్టీ రామారావు పేరుకు ముసుగు వేయలేదు. పర్యవేక్షణ చేయాల్సిన గ్రామ, మండల అధికారులు పట్టించుకోవడం లేదు. ఇతర పార్టీల విషయంలో కచ్చితంగా కోడ్ అమలు చేస్తున్న ఉద్యోగులు టీడీపీ విషయంలో కోడ్ అమలు చేయకపోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

ఏలూరు (మెట్రో): ఏలూరు జిల్లాలో శనివారం నాటికి 3,117 మంది రైతుల నుంచి రూ.80.76 కోట్ల విలువైన 37,067 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసీ బి.లావణ్యవేణి చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో జేసీ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 7,517 మంది రైతులకు చెందిన 67,273 మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయం కోసం రైతులు నమోదు చేసుకున్నారన్నారు. మద్దతు ధర, తేమశాతంపై రైతులకు అవగాహన కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.

ట్రినిటి హాస్పిటల్స్
తాడేపల్లిగూడెం, ప. గో. జిల్లా, ఆం.ప్ర.- 534101
ఫోన్ : 9091 108 108, 99667 15599
సిబ్బంది కావలెను
ఓ.టి. స్టాఫ్: అనుభవం కలిగిన ఆపరేషన్ థియేటర్ స్టాఫ్, అనస్థీషియా టెక్నీషియన్స్
నర్సులు: GNM , B.Sc (Nursing)
Experienced Satff కి ప్రిఫరెన్స్ ఇవ్వబడును.
ఫార్మాసిస్టు: D.Pharma, B.Pharma చేసిన, అనుభవం కలిగిన వ్యక్తులు
వార్డ్ బాయ్స్: 10th Pass అయ్యి హాస్పిటల్ లో పనిచేసిన, అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఉచిత హాస్టల్ (బాయ్స్ / గర్ల్స్) సౌకర్యం కలదు

5204కు ప్రత్యామ్నాయం.. 1271

- ఎంటీయూ 1271 వరి వంగడాన్ని క్షేత్ర స్థాయిలో పండించేలా రైతులను ప్రోత్సహించండి
- ఏరువాక కేంద్రాలు, కేవీకేలకు గుంటూరు లాంఫాం పరిశోధనా సంచాలకులు ఎల్.ప్రశాంతి ఆదేశం
- మార్టేరులో గోదావరి మండల పరిశోధన, విస్తరణ సమీక్ష సమావేశం



మార్టేరు సమావేశంలో మాట్లాడుతున్న ఎల్.ప్రశాంతి

పెనుమంట్ర: బీపీటీ 5204 వరి రకానికి ప్రత్యామ్నాయంగా రూపొందించిన ఎంటీయూ 1271 వరి వంగడాన్ని రైతుల పొలాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని గోదావరి మండలాల్లోని వివిధ ఏరువాక కేంద్రాలను, కేవీకేలను ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు లాంఫాం పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం రెండోరోజు మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో జరిగిన గోదావరి మండల పరిశోధన, విస్తరణ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశోధనా స్థాన సహ సంచాలకులు డాక్టర్ ధన్యంరాజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వరి రకాల పరిశీలనే కాకుండా గడ్డి కుళ్లడానికి వినియోగించే డీ కంపోజర్‌లపై కూడా క్షేత్ర పరిశీలన జరపాలన్నారు. తక్కువ ఖర్చులో రైతులకు అనువుగా ఉండే యంత్రాలను రూపొందించుకోవాల్సిన ఆవశ్యకత మార్టేరు శాస్త్రవేత్తలపై ఉందన్నారు. ఆ దిశగా కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వరి వంగడాలు వినియోగదారులు తినడానికి అనువుగా ఉన్నాయో లేవో తెలుసుకోవాలని, తడిసిన ధాన్యంతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మొదలైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ కేఎస్ఎస్ నాయక్ మాట్లాడుతూ చిరు సంచి రకాలను రైతులు పొలాల్లో పరీక్షించేటప్పుడు కేవలం దిగుబడే కాకుండా మిల్లర్ల అభిప్రాయం, అన్నంరుచి, ఒదుగు అయ్యే గుణం వంటి లక్షణాలను కూడా పరిగణనలోకి తీసుకుని పరీక్షించాలన్నారు. కేవీకేలు ఇచ్చే శిక్షణా కార్యక్రమాలు రైతులు పొలాలను సందర్శించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రైతులకు చేరువ చేయడానికి వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వివిధ పంటలపై రైతులు అడిగిన ప్రశ్నలకు ప్రధాన శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు కలిసి రౌండ్ టేబుల్ చర్చల ద్వారా 2024–25 సంవత్సరానికి గాను పరిశోధన, విస్తరణ ప్రణాళికను రూపొందించారు. ఈప్రణాళికను వచ్చే నెలలో జరిగే రాష్ట్ర స్థాయి సాంకేతిక సమావేశాలలో ఆమోదం పొందాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో గోదావరి మండల సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ బి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, శ్రీహరి, జ్యోతిర్మయి, పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

పశ్చిమలో 71 వేల మెట్రిక్ టన్నుల
ధాన్యం కొనుగోలు



అధికారులతో సమీక్షిస్తున్న జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య

భీమవరం: ధాన్యం కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాలకు అవసరమైన గోనె సంచులు, హమాలీలు, వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై భీమవరంలోని కలెక్టరేట్‌లో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకూ 223 ఆర్బీకేల ద్వారా 71 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతు భరోసా కేంద్రంలోని సిబ్బంది, మిల్లుల వద్ద ఉన్న కస్టోడియన్ ఆఫీసర్స్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం అమ్మకంలో ఏ విధమైన ఇబ్బంది తలెత్తకుండా, దళారులు, మిల్లర్ల జోక్యం లేకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యవసాయ, సివిల్ సప్లైస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెళ్లి చేయడం లేదని.. యువకుడి ఆత్మహత్య

భీమవరం అర్బన్: పెళ్లి చేయడం లేదనే మనస్తాపంతో ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. గొల్లవానితిప్ప శివారు గొంది బొర్రా సత్యనారాయణకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడికి వివాహం చేయగా, మూడో కుమారుడు బొర్రా నరేష్ బంధువుల అమ్మాయిని ప్రేమించాడు. పలుమార్లు నరేష్ తన వివాహం విషయమై తల్లిదండ్రుల వద్దకు చర్చకు తీసుకురాగా రెండో కుమారుడు వివాహం అనంతరం చేస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో నరేష్ యనమదుర్రులోని కాలువ గట్టు వద్ద ఆదివారం పురుగు మందు అపస్మారక స్థితిలో ఉండటంతో రైతుల ద్వారా సమాచారం బంధువులకు చేరడంతో వెంటనే అతనిని భీమవరంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నరేష్ మృతి చెందాడు. తండ్రి బొర్రా సత్యనారాయణ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: పట్టణానికి చెందిన ఓ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.జ్యోతిబాస్ మంగళవారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదేళ్ల బాలిక సోదరితో కలిసి చదువుతోంది. ఈ నెల 19న అంజత్ అనే 45 సంవత్సరాల వ్యక్తి బాలిక తల్లి ఇంట్లో లేని సమయంలో బాలిక ఇంటికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక కేకలు వేయగా, అంజత్ పారిపోయాడు. ఈ విషయాన్ని స్థానిక మహిళ బాలిక తల్లికి తెలపడంతో ఇంటికి వచ్చిన బాలిక తల్లి జరిగిన విషయాన్ని బాలిక నుంచి అడిగి తెలుసుకుని ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

11 మందికి గాయాలు



గాయపడ్డ కూలీలను 108 అంబులెన్స్‌లో ఎక్కిస్తున్న దృశ్యం

పాలకోడేరు : విస్సాకోడేరు పంచాయతీ వంకాయలపాలెంలో శనివారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో 11 మందికి గాయాలయ్యాయి. తేనెటీగల దాడితో కూలీలంతా తలోవైపు పరుగులు పెట్టారు. దీంతో ఆ ప్రాంతమంతా కూలీల అరుపులతో దద్దరిల్లింది. తేనెటీగల దాడిలో కె.లక్ష్మి, వి.కుమారి, బి.లక్ష్మి, జి.సూర్యకళ, వి.దుర్గాబాయి, జి.ఏడుకొండలు, పి.శ్రీనివాసు, పి.వీరస్వామి, ఎస్.వెంకటేశ్వర్లు, వి.నరేష్‌లను గాయాలుకాగా, వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ స్పందించి 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వీరవాసరం 108 వాహన సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ ప్రశాంతి, పైలట్ వెంకట్రావు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్వామా పీడీ ప్రభాకరరావు బాధితులను పరామర్శించి, ప్రభుత్వ పరంగా సాయం అందిస్తామని ధైర్యం చెప్పారు.

జాతీయ ప్రేరణ ఉత్సవాలకు ఇద్దరి ఎంపిక



ప్రేరణ ఉత్సవాలకు ఎంపికైన విద్యార్థులు

భీమవరం: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రేరణ ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన వివిధ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు సమగ్ర శిక్ష జిల్లా అడిషినల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ పి.శ్యామ్‌సుందర్ చెప్పారు. సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలతో ఏలూరు జిల్లాలోని పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ప్రేరణ ఉత్సవాలు జరిగాయన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించగా పశ్చిమగోదావరి జిల్లా నుంచి 74 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 30 మందిని ఎంపిక చేయగా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి వారిని గుజరాత్‌లోని వడనగర్‌లో నిర్వహించే జాతీయస్థాయి ప్రేరణ ఉత్సవాలకు పంపించనున్నట్లు శ్యామ్‌సుందర్ వివరించారు.

గూడెం ఆర్టీసీ డిపోలో ఆర్ఎం తనిఖీ



ఉద్యోగులు, సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్ఎం వీరయ్య చౌదరి, డిపో మేనేజర్ తదితరులు

తాడేపల్లిగూడెం (టీఓసీ) : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్ఎం వీరయ్య చౌదరి శనివారం తనిఖీలు నిర్వహించారు. డిపోలోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ట్రాఫిక్ మెకానికల్ ఆఫీస్, కార్గో సర్వీస్‌లు, ఆయిల్స్, టైర్స్ తదితర విభాగాలను సందర్శించి, అభివృద్ధి కొరకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా డిపోలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి ఉద్యోగులకు, సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేశారు. డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి, ట్రాఫిక్ మెకానికల్ కార్యాలయం సూపర్‌వైజర్లు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ఆకివీడు: కట్నం కోసం వేధిస్తున్నారంటూ బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.నాగబాబు చెప్పారు. మండలంలోని చినకాపవరం గ్రామానికి చెందిన కోపల్లె వెంకటలక్ష్మిని అదనపు కట్నం కోసం భర్త, అత్తింటివారు వేధిస్తున్నారు. బాధితురాలు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అటవీ అధికారులమంటూ బురిడీకి యత్నం

ఆకివీడు: పట్టణంలో ఇల్లు నిర్మించుకుంటున్న ఓ యజమాని వద్దకు వెళ్లి తాము అటవీ శాఖ అధికారులమంటూ డబ్బులు డిమాండ్ చేయగా, అనుమానం రావడంతో ఉడాయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. మాదివాడలో ఆరేటి చంద్రశేఖర్ తన స్థలంలో ఇల్లు నిర్మించుకుంటున్నారు. గత నెల 24న ఇద్దరు ఆగంతకులు వ్యక్తులు చంద్రశేఖర్ వద్దకు వచ్చి తాము అటవీ శాఖ నుంచి వచ్చామని, చెక్క బిల్లుల వివరాలు ఇవ్వాలని బెదిరింపు ధోరణితో అడిగారు. దీంతో వారు ఎవరో వివరాలు ఆరా తీయగా, వారు ఫారెస్టు డిపార్టుమెంట్ కాదని తెలియడంతో నిలదీశారు. దీంతో ఆగంతకులు అక్కడ నుంచి పరారయ్యారు. చంద్రశేఖర్ అప్పటినుంచి వారి కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి, సీసీ ఫుటేజీలు ఆధారంగా విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

EDUCATION
■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరప్‌లో MS/MBA/MBBS/LLB/PG/ PHD/ ఫార్మసీ/నర్సింగ్ చేసే అవకాశం: 7993080835 [HA-15]

Real Estate

BUILDING FOR SALE
■ ఏలూరు శనివారపుపేట,దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించుచున్న 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్/వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలవు. సంప్ర: 99488 47689, 95535 11126 [P-387]

PLOT FOR SALE
■ భీమవరం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గేట్ ఎదురుగా పడమర ఫేసింగ్ కల్గిన 284 చ။గ။ల ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర: 63016 45087, 94911 41855 [P-192875]
■ తణుకు రైల్వేస్టేషన్ & Bus స్టాండ్‌కు దగ్గరలో తూర్పు ఫేసింగ్ 155 చ။గ။ల స్థలం & Bypass రోడ్డుకు దగ్గరలో పడమర ఫేసింగ్ 198 చ။గ။ అమ్మకం. డైరెక్ట్: ✆ 98660 98144 / 90106 16869 [B-3245]

PROPERTY FOR SALE
■ తాడేపల్లిగూడెం నందు 19ఎ။, భీమవరం నందు 2700చ။గ။, 640 చ။గ။ ఇల్లు, 5 Flats & తణుకు నందు 1445 Sft Flat & ఏలూరు నందు 240 చ။గ။ ఇల్లు అతి తక్కువ ధరకు అమ్మబడును. సం။ 73969 98125 [V- 6461]

HOUSE FOR SALE
■ ఏలూరు – సత్రంపాడు ఠాగూర్ నగర్‌లో తూర్పు ఫేసింగ్ ఇల్లు 34x36=136 గ။లు, రేటు 55 లక్షలు. సంప్ర : 93471 64042, 99120 62170. [V-2472]

LAND FOR SALE
■ NTR జిల్లా మైలవరం to తిరువూరు NH-30 రహదారికి ఆనుకొని విజయవాడకు 50 KM దూరంలో 50 ఎకరాలు అవుట్‌రేట్‌కు లేదా డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. ✆ 85004 48573 [B-1242227]

TO-LET
■ తాడేపల్లిగూడెం పట్టణంలో ఇన్‌స్పెక్టర్ లీగల్ మెట్రాలజీ వారికి ఆఫీసు కొరకు అద్దె భవనం కావలెను ఆసక్తి కలవారు డిప్యూటి కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ ఏలూరు వారి ద్వారా సంప్రదించగలరు. ఫోన్ : 08812– 252981 [P-193057]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6658]

Wanted

■ తణుకు అశ్విని ఎంటర్‌ప్రైజెస్ నందు పనిచేయుటకు Salesman & Delivery Boy- 2, అర్హత Inter/Degree, తణుకు పరిసర ప్రాంత వాసులకు మాత్రమే Contact : 98852 51148, 98852 68722 [P-779477]
■ భీమవరంలో హోటల్‌లో పనిచేయుటకు వెజ్ కర్రి, రుబ్బింగ్, సరుకు మాస్టర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి కల్పించబడును. సంప్ర: 6304013856 [P-193056]

క్రికెట్ గురించి తాజా సమాచారంకోసం చదవండి www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

■ హైదరాబాదులో కేర్ టేకర్‌గా ఉద్యోగ అవకాశం జీతం 18000+వసతి+భోజనం+ఇన్సూరెన్స్ & సం။లోపు 22-25వేలు పెరిగే అవకాశం, 20 - 45సం။ లోపు స్త్రీ/పు అర్హులు. 9381848549 [G-2414]
■ VJAలో పెద్దవారిని/బెడ్ పేషెంట్లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్ టేకర్స్ (M/F), ఆయాలు, నర్సులు కావలెను. వసతి+భోజనం+ మంచి జీతం ✆ 91608 35559, 98850 25559 [B-14]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985193111,9573633520. [M-1233969]
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185045]
■ మీ గ్రామం / పట్టణంలోనే ఉంటూ అదనపు ఆదాయం కొరకు కొద్దిపాటి పెట్టుబడి పెట్టగలిగి పార్ట్ టైం మార్కెటింగ్ చేయగలవారు సంప్రదించండి. R.V.మార్కెటింగ్ ఏజెన్సీస్, Hyd. 72 888 555 69 [G-672921]
■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర။ 9391912949, 040-40123376. [H-799726]
■ హైదరాబాద్‌లో ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధుడికి ఇంటి పనిచేయడానికి ఏ బాదరా బంది లేని 45 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ కావలెను. Ph: 6309331047 [HA-14258]
■ Tanmayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ పైపుల రోడ్, విజయవాడ మా హోమ్‌లో పనిచేయుటకు అనుభవంగల ఆడ, మగ వర్కర్లు, వంటమనిషి కావలెను. వ. 20-50 సం။ 9652423559/ 7093911010/ 9573000987 [HA-1419]
■ భీమవరంలో చిన్న కిరాణా షాప్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ఎక్కువ, అనుభవం లేనివారికి 8000. టైమింగ్స్: 9 AM to 8.30 PM. Ph : 9849887842 [HA-44]
■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్, తయారు చేసినవి తీసుకొనబడును. గ్రూప్‌లకు ఉచిత శిక్షణ. 9491995565 [H-787843]
■ హైదరాబాద్ (చేవెళ్ల)లో కాలేజ్‌లో ఉంటూ గార్డెన్ మరియు కాలేజ్ పనిచేయడానికి భార్యాభర్తలు కావలెను. జీతం : 13000 + వసతి కలదు. Ph: 8919737607, 8328443702 [H-778902]
■ కష్టపడే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40,000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 9014885406 [HA-47]
■ గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737 [HA-1106]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [HA-51]
■ ఏలూరు సత్రంపాడులో కొత్తగా ప్రారంభం అవుతున్న Gnapika TVS Showroom నందు పని చేయుటకు అకౌంటెంట్ (2), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (2) స్పేర్స్ ఇన్‌ఛార్జ్ (2), వర్క్ షాప్ సూపర్ వైజర్ (1), మెకానిక్స్ (4), హెల్పర్స్ (4), కావలెను. జీతం. 9000- 18000 సంప్ర. 9281084575, 9492225959. [P-192879]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, సిమెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్ : 98312 00669, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

[illegible]

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి పత్సవాయి కమల, (అకౌంట్ నెం. 01950086000000016 & 019500PD00004500) భర్త సుబ్బారాజు, డి.నెం.27-3-85, శ్రీరాంపురం, నేతాజీ వీధి, భీమవరం-2, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534202. హామీదారు: పత్సవాయి శ్రీనివాస రాజు, బ్రాంచ్: స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500), డిమాండ్ నోటీసు తేదీ.02-03-2022, ఈ అమ్మకం ప్రకటన జారీ తేదీ.31-03-2024 నాటికి రూ.9,49,88,023.02 పై. [illegible] + తేదీ.01-04-2024 నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. [illegible]

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ పత్సవాయి శ్రీనివాస రాజు, (అకౌంట్ నెం. 0195008600000025 & 019500PD00004528) డి.నెం. 27-3-85, శ్రీరాంపురం, నేతాజీ వీధి, భీమవరం-2, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534202. హామీదారు: పత్సవాయి కమల, భర్త సుబ్బారాజు, బ్రాంచ్: స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500), డిమాండ్ నోటీసు తేదీ.02-03-2022 , ఈ అమ్మకం ప్రకటన జారీ తేదీ.31-03-2024 నాటికి రూ.8,57,25,492.79 పై. [illegible] + తేదీ.01-04-2024 నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. [illegible]

లాంఛనాత్మక స్వాధీనతా తేదీ : 18-05-2022, భౌతిక స్వాధీనతా తేదీ : 27-12-2023

ధరావతు చెల్లింపునకు ఆఖరు తేదీ : 08-05-2024, సాయంత్రం 4 గంటల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఇ -వేలం తేదీ మరియు సమయం : 09-05-2024 ఉ။ 11.00 గంటల నుండి సా॥ 4.00 గంటల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	ధరావతు (ఇఎమ్‌డి)
శ్రీ పత్సవాయి శ్రీనివాస్ రాజు, తండ్రి: సుబ్బారాజు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.6521/2015, తేదీ: 05-10-2015 ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, భీమవరం పట్టణం మరియు మండలం, డోర్ నెం.26-10-1, ఆర్‌యస్ నెం.90/6లోని మొత్తం 2120.00 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపు 484 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలం. హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, ఉత్తరం: దాత యొక్క స్థలం. పైన తెలిపిన హద్దుల మధ్యగల 484 చ॥గ॥ల లేదా 404.07 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. Latitude and Longitude:16.538505,81.512904	రూ. 157.00 లక్షలు	రూ. 15.70 లక్షలు
శ్రీ పత్సవాయి శ్రీనివాస్ రాజు, తండ్రి: సుబ్బారాజు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.6519/2015, తేదీ: 05-10-2015 ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, భీమవరం పట్టణం మరియు మండలం, డోర్ నెం.26-10-1, ఆర్‌యస్ నెం.90/6లోని మొత్తం 2120.00 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపు 484 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలం. హద్దులు : తూర్పు: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, ఉత్తరం: దాత యొక్క స్థలం. పైన తెలిపిన హద్దుల మధ్యగల 484 చ॥గ॥ల లేదా 404.07 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. Latitude and Longitude:16.538505,81.512904	రూ. 157.00 లక్షలు	రూ. 15.70 లక్షలు
శ్రీ పత్సవాయి శ్రీనివాస్ రాజు, తండ్రి: సుబ్బారాజు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.6518/2015, తేదీ: 05-10-2015 ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, భీమవరం పట్టణం మరియు మండలం, డోర్ నెం.26-10-1, ఆర్‌యస్ నెం.90/6లోని మొత్తం 2120.00 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపు 484 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలం. హద్దులు : తూర్పు: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, ఉత్తరం: దాత యొక్క స్థలం. పైన తెలిపిన హద్దుల మధ్యగల 484 చ॥గ॥ల లేదా 404.07 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. Latitude and Longitude:16.538505,81.512904	రూ. 157.00 లక్షలు	రూ. 15.70 లక్షలు
శ్రీ పత్సవాయి శ్రీనివాస్ రాజు, తండ్రి: సుబ్బారాజు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.6522/2015, తేదీ: 05-10-2015 ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, భీమవరం పట్టణం మరియు మండలం, డోర్ నెం.26-10-1, ఆర్‌యస్ నెం.90/6లోని మొత్తం 2120.00 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపు 484 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలం. హద్దులు : తూర్పు: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: ఇతరులకు చెందిన స్థలం, ఉత్తరం: దాత యొక్క స్థలం. పైన తెలిపిన హద్దుల మధ్యగల 484 చ॥గ॥ల లేదా 404.07 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. Latitude and Longitude:16.538505,81.512904	రూ. 157.00 లక్షలు	రూ. 15.70 లక్షలు
శ్రీ పత్సవాయి శ్రీనివాస్ రాజు, తండ్రి: సుబ్బారాజు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.6520/2015, తేదీ: 05-10-2015 ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, భీమవరం పట్టణం మరియు మండలం, డోర్ నెం.26-10-1, ఆర్‌యస్ నెం.90/6లోని మొత్తం 2420.00 చ॥గ॥ల విస్తీర్ణంలో పడమర వైపు 484 చ॥గ॥ల ఖాళీ నివాస స్థలం. హద్దులు : తూర్పు: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: దాత ద్వారా గ్రహీతకు అందిన స్థలం, ఉత్తరం: దాత యొక్క స్థలం. పైన తెలిపిన హద్దుల మధ్యగల 484 చ॥గ॥ల లేదా 404.07 చ॥మీ॥ల స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. Latitude and Longitude:16.538505,81.512904	రూ. 157.00 లక్షలు	రూ. 15.70 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలకు [illegible]
2. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి ఉత్తమ [illegible]
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో [illegible] తేది.09-05-2024 ఉదయం 11.00 గంటల నుండి సా॥ 4.00 గంటల వరకు నిర్వహించబడును.
5. [illegible] www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 16-04-2024
ప్రదేశం : విజయవాడ
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/– అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

క్లుప్తంగా

ముగిసిన తెలుగు వికీపీడియా వర్క్‌షాప్

పెంటపాడు: మండలంలోని డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెంటర్ ఫర్ ఇంటర్‌నెట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే తెలుగు వికీపీడియా వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా వికీపీడియా తెలుగు ప్రతినిధి నిర్వాహకులు పవన్ సంతోష్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులకు అవగాహన కల్పించారు. తెలుగుపై పలు సందేహాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్, తెలుగు విభాగాధిపతి, రచయిత డాక్టర్ సుంకర గోపాల్, అధ్యాపకులు రామచంద్రుడు, జాన్‌బాబు, ప్రేమ్‌సాగర్ తదతరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరుగొలనులో సువార్త ఉజ్జీవ సభలు

పెంటపాడు: గూడెం మండలం ప్రవచన దేవుని సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు రక్షణ సువార్త ఉజ్జీవ సభలు నిర్వహించనున్నట్లు సంఘ కన్వీనర్ జె. భారతి ఒక ప్రకటనలో తెలిపారు. మండపేటకు చెందిన స్వర్ణన్‌బాబు, ఏలూరుకు చెందిన పాస్టర్ సునీల్ ప్రేమ్‌కుమార్, ప్రవచన సంఘ ఏరియా నాయకులు కె. జోసఫ్, తదితరులు పాల్గొంటారన్నారు. ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు నిర్వహించబోయే ఈ సమావేశాలను విశ్వాసులు సద్వినియోగం చేసుకోవాలని యునైటెడ్ క్రిష్టియన్ యూత్ నాయకులు డాక్టర్ కె. సాగర్‌బాబు తెలిపారు.

గోపాల స్వామికి చక్రస్నానం

పెంటపాడు: మండలంలోని కె. పెంటపాడు బైరాగిమఠంలో వేణుగోపాలస్వామి ఆలయంలో గత 10 రోజులుగా సాగుతున్న ఉగాది, వసంతనవరాత్రి, శ్రీరామనవమి ఉత్సవాలు వేడుకలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి నిత్య పూజలు, హరతులు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం కృష్ణాపుష్కరిణిలో దేవేరులకు శ్రీ చక్రస్నానం చేయించారు. ఈవో శివశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు త్రిలోచన దాస్, పూర్ణచంద్రత్రిపాఠిలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సీతారాములకు శ్రీ పుష్పయాగోత్సవం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

భారీ అన్నసమారాధన

తాడేపల్లిగూడెం (టీఓసీ): శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం సుబ్బారావుపేట పాబోలు వారి వీధిలో శ్రీనివాస రామాలయంలో భారీ అన్నసమారాధన జరిగింది. తొలుత ఆలయంలో విశేష పూజలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం



ప్రయాణికులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఏడీఎల్ సుధారాణి పేర్కొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శనివారం లక్కీ డిప్ కార్యక్రమం జరిగింది. విజేతలకు బహుమతులు అందజేశారు. సుధారాణి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం, ఆచంట, గణపవరం, భీమవరం రూట్లల్లో ప్రయాణం చేసినవారికి ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామన్నారు. ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల పరిశోధనా స్థలాల సందర్శన



పరిశోధనా స్థలాలను సందర్శించిన జానకిరామ్

తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్‌చే వెంకటరామన్నగూడెంలోని పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల పరిశోధన స్థలాలు మామిడితోట, కేప్ గూస్ బెర్రీ, డ్రాగన్ ఫ్రూట్ రీసెర్చ్ ప్లాట్లను సందర్శించారు. విద్యార్థుల రీసెర్చ్ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉపయోగపడే విధంలో పరిశోధనా ఎలా జరపాలో విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పంటల పరిశోధన చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీజీ డీన్ డాక్టర్ ఎస్.సూర్యకుమారి, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవి, డాక్టర్ పి.వినాయకుమార్ రెడ్డి, డాక్టర్ ఏ.హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో చీడపీడల నివారణ

తాడేపల్లిగూడెం రూరల్:విత్తనశుద్ధితో చీడపీడలను నివారించవచ్చని కేవీకే టీమ్ కోఆర్డినేటర్ ఎస్.మల్లికార్జునరావు అన్నారు. శనివారం మండలంలోని పట్టెంపాలెం గ్రామంలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మినుములో విత్తనశుద్ధి చేసే విధానాన్ని ప్రదర్శన ద్వారా వివరించారు.

జగనన్న ఇళ్లు...నెరవేరిన కలలు

- 40 ఏళ్ల సమస్యకు పరిష్కారం
- ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు



ఇళ్లకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ (ఫైల్)

తాడేపల్లిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలు సంక్షేమానికి నవశకానికి నాంది పలికాయి. సీఎం జగన్ చేపట్టిన సుదీర్ఘ ప్రజాసంకల్ప పాదయాత్రలో నిలువ నీడ లేకుండా పేదలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను స్వయంగా చూసిన ఆయన అధికారంలోకి రాగానే పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తానని మాట ఇచ్చారు. మాట తప్పని, మడమ తిప్పని మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టారు. దేశ చరిత్రలో తొలిసారిగా లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. అంతటితో ఆగకుండా ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చుతూ గృహాల నిర్మాణానికి తోడ్పాటును అందజేశారు. దీంతో పూరి గుడిసెలు, అద్దె ఇళ్ల ఇబ్బందుల నుంచి నిరుపేదలకు ఉపశమనం లభించింది. ప్రభుత్వ సహకారంతో పేదోడి సొంతింటి కల సాకారమవడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నిండాయి.

72 మందికి పట్టాలు

తాడేపల్లిగూడెం పట్టణంలో జువ్వలపాలెంకు సమీపంలో దర్శిపర్రు రెవెన్యూ పరిధిలో శ్రీదేవి పుంత ప్రాంతంలో ఆవాసాలు ఏర్పాటు చేసుకొని ప్రజలు జీవిస్తున్నారు. రెవెన్యూ పరిధిలోని భూములు కావడంతో వాటికి ఎంజాయ్‌మెంటు పట్టాలిస్తే, ఇంటిపై హక్కు వచ్చి అల్పాదాయ జీవులు స్థిమితంగా ఉండగలుగుతారు. ఇళ్లు ఏర్పాటు చేసుకొని 40 ఏళ్లు కావస్తున్నా వారికి పట్టాలిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడమే కాని, అమలు చేసిన వారు ఎవ్వరూ లేరు. గడచిన 2019 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీదేవి పుంత వాసులకు పట్టాలిస్తామని అప్పుడు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొట్టు సత్యనారాయణ హామీనిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇటీవల అక్కడ ఉన్న వారికి 72 మందికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టాలిచ్చారు. దీంతో అక్కడున్న నివాసితుల మోములో చిరునవ్వు తొణికిసలాడింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పట్టాలిచ్చి వెలుగులు నింపారని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పేదవర్గాల ఇళ్లల్లో వెలుగులు నింపిన వారు చల్లగా ఉండాలని ఆశీర్వదిస్తున్నారు.

సంతోషంగా ఉంది



40 ఏళ్ల నుంచి ఇక్కడ నివాసం ఉంటున్నాము. అప్పటి నుంచి మా నివాస స్థలానికి పట్టా ఇప్పించమని ఎంతోమంది రాజకీయ నాయకులను కోరాము. అందరూ ఇస్తామని చెప్పిన వాళ్లే . ఎవ్వరూ ఇవ్వలేదు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గతంలో పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు పట్టాలు ఇచ్చారు. సంతోషంగా ఉంది.

తలంశెట్టి నర్మద, శ్రీదేవి పుంత, తాడేపల్లిగూడెం

కల నెరవేరింది



ఎన్నో ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నాం. మేము నివాసం ఉంటున్న ఇంటికి పట్టాను ఇవ్వడం ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు ఎవరు వచ్చి ఏమంటారో అని భయంగా ఉండేది. కొట్టు సత్యనారాయణ ఇచ్చిన మాట ప్రకారం ఆయన చేతుల మీదుగా పట్టాలు తీసుకోవడం సంతోషంగా ఉంది.

మర్రి అరుణ, శ్రీదేవి పుంత

రుణపడి ఉంటాం



ఇంటి పట్టాల కోసం అధికారుల చుట్టూ, నాయకుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగాం . అందరూ పట్టాలు ఇస్తామని చెప్పడమే కాని చేసిందేమీలేదు. పట్టాలు ఇవ్వడం కొట్టు సత్యనారాయణ వల్లే సాధ్యమైంది. కొట్టు సత్యనారాయణ రుణపడి ఉంటాం. మాకు ఇంటి పట్టా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.

సందగ నాగమణి, శ్రీదేవి పుంత.

అద్దె ఇళ్లలో చాలా కష్టాలు పడ్డాం



అద్దె ఇళ్లలో ఇంటి అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు పడే వాళ్లం . ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో సొంతిల్లు లేదనే బెంగ తీరింది. ఇంటి స్థలం రావడంతో దర్శిపర్రులో జగనన్న ఇల్లు నిర్మించుకున్నాం.

నర్మాల సింహాచలం. శ్రీదేవి పుంత

ప్రజల భద్రతలో ఫైర్ సిబ్బంది సేవలు అమూల్యం



విధి నిర్వహణలో ఫైర్ సిబ్బంది వినియోగించే పరికరాలను వివరిస్తున్న అధికారులు

తణుకు: ప్రజల భద్రత విషయంలో ఫైర్ సిబ్బంది సేవలు ఎంతో కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తణుకు అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. అగ్నిమాపక అధికారి ఐ.అజయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో సుధాకర్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సరిహద్దులో జవాన్లు మాదిరిగా అనునిత్యం అప్రమత్తంగా ఉండే శాఖ అగ్నిమాపక శాఖలోని సిబ్బంది అని అన్నారు. మరో అతిథి తణుకు పట్టణ ఎస్సై అప్పారావు మాట్లాడుతూ ప్రాణాలు లెక్కచేయకుండా విపత్తులు ఎదర్కొనే విషయంలో ఫైర్, పోలీసు సిబ్బంది రెండు కళ్లలాంటివారన్నారు. కేవలం ఏడాదిలో వారోత్సవాలు మాత్రమే కాకుండా ప్రతినెలా అవగాహన పేరుతో ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై సదస్సులు ఏర్పాటు చేస్తూ ఉంటామని ఫైర్ ఆఫీసర్ అజయ్‌కుమార్ అన్నారు. గత ఏడాది కాలంలో తణుకు ప్రాంతంలో సుమారు రూ. 2 కోట్లు విలువైన ఆస్తినష్ట నివారణకు కృషి చేసినట్లు చెప్పారు. లీడింగ్ ఫైర్‌మేన్‌లు జీడీఈవీ ప్రసాద్, పీఎస్ఆర్‌వీ ప్రసాద్, అల్లు అప్పారావు, డ్రైవర్ ఆపరేటర్లు సుధాకర్, ఎంవీ వెంకటేశ్వరరావు, ఫైర్ మేన్లు ఐ.హేమంత్‌కుమార్, బి.చిట్టిబాబు, కె.సోంబాబు,ఎస్.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు



అత్తిలి: బల్లిపాడులో నూర్పిడి చేసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి



తణుకు అర్బన్: తణుకులో ధాన్యం బస్తా మోస్తున్న మంత్రి కారుమూరి

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వమే గిట్టుబాట ధరకు కొనుగోలు చేస్తుందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. శనివారం అత్తిలి మండలం మంచిలి, కంచుమర్రు, ఈడూరు, కొమ్మర, పాలూరు, బల్లిపాడు, వరిఘేడు గ్రామాల్లో నూర్పిడి చేసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర రూ.1637లకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతి రైతుకు ధాన్యం విక్రయించిన వారం రోజుల లోపే వారి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులు తమ ధాన్యాన్ని నేరుగా సహకార సంఘాలకు విక్రయించాలన్నారు. ధాన్యం కోసం వాడే గన్నిబ్యాగ్స్, రవాణా ఛార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దళారీవ్యవస్థను సమూలంగా తీసివేసామని, మా పాలన అంతా పారదర్శకమని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుకు భరోసానిస్తూ, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కసిరెడ్డి బాలాజీ, మంతెన రామలింగరాజు, సొసైటీ అధ్యక్షుడు కునాధరాజు శ్రీహరిరాజు, వైఎస్సార్ సీపీ మండల నాయకులు రంభ సూరిబాబు, ఆకుల పండుస్వామి, తోట వెంకటేశ్వరరావు, ఆకుల బులినాగేశ్వరరావు, ధనుమూరి తాతాజీ, రామిశెట్టి రాము, సబ్బితి రాజేష్, కంకటాల సతీష్, గంటా నాగరాజు, రాపేటి సింహాచలం, శరకడం రామలింగవిష్ణుమూర్తి, దారాబత్తుల రామాంజనేయులు, మద్దాల బాపిరాజు, అడ్డాల రమేష్‌నాయుడు, అనిశెట్టి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



అత్తిలి మండలం వరిఘేడులో బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి కారుమూరి

రైతులతో మమేకమైన మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తణుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయరంగ పనులను పర్యవేక్షిస్తూ రైతులతో మమేకమయ్యారు. ధాన్యాన్ని పట్టుబడి పడుతున్న రైతులతో కలిసి పంట స్థితిగతులపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం రాశుల నుంచి ధాన్యాన్ని పట్టుబడి పట్టే విధుల్లో వారితో కలిసి పనిచేస్తూ ధాన్యం బస్తాలను సైతం తలపై పెట్టుకుని మోశారు. తాను చిన్ననాటి నుంచి వ్యవసాయ పనుల్లో ఉన్నానని వ్యవసాయానికి సంబంధించి అన్ని పనులను చేయగలనని ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ చంద్రబాబు వ్యవసాయాన్ని దండగని రైతులను అవమానించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి దళారీ వ్యవస్థకు అవకాశమివ్వకుండా రైతు పండించిన పంటకు కిట్టు బాటు ధరను అందజేశారని తెలిపారు. అంతే కాకుండా ఆర్‌బీకేలను ఏర్పాటుచేసి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టారని, ప్రకృతి విపత్తులో తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయించి రైతాంగాన్ని ఆదుకున్నారని గుర్తుచేశారు. తుఫాను సమయాల్లో పంట పూర్తిగా నష్టపోయిన సందర్భాల్లో ఏ పంట నష్టాన్ని ఆ పంట సమయంలోనే పరిహారాన్ని రైతుకు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని స్పష్టం చేశారు. కాబట్టి రైతాంగానికి మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడాలని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, తణుకు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, గరికిపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓట్లేయండి– మంత్రి కారుమూరి

అత్తిలి: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం అత్తిలి మండలంలో పర్యటించిన సందర్భంగా బస్సులు, ఆటోలపై వెళుతున్న వారిని పలకరించి ఓట్లను అభ్యర్థించారు. వరిఘేడులో మెరైన్ కంపెనీలో పనిచేయడానికి బస్సులో వెళుతున్న మహిళలతో మంత్రి కారుమూరి కాసేపు ముచ్చటించారు. కంచుమర్రులో కొబ్బరి ఒలుపు కార్మికులతో కలిసి కొబ్బరికాయలను ఒలిచారు. ఈడూరులో వరి కోత యంత్రాన్ని నడిపి పంటనూర్పిడి చేశారు. ఈడూరులో శ్రీవరాల వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్న ప్రసాదాన్ని మంత్రి కారుమూరి వడ్డించారు.

జగన్ పాలనలో పేదల అభ్యున్నతి

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



కొట్టును సత్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్: కుల, మతాలకు అతీతంగా పేదలందరూ బాగుండాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక జనాదర్ధనరెడ్డి కల్యాణ మండపంలో యాదవ ఆత్మీయ సమావేశాన్ని కట్టుబోయిన కృష్ణప్రసాద్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో యాదవులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రత్యేక గుర్తింపు నిచ్చారన్నారు. రాజ్యసభ ఎన్నికలకు ఇద్దరు యాదవ సోదరులను, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారమూరి నాగేశ్వరరావు తనయుడిని, తణుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా కారుమూరి నాగేశ్వరరావుకు ఇచ్చారన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఇప్పటికీ దేశ రాజకీయ చరిత్రలో జగన్‌కు పోటీ ఎవ్వరూ లేరన్నారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అప్పడా వైస్ చైర్మన్ వడ్డే రఘురాం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యాదవ సోదరులకు ప్రాముఖ్యత ఉండటం సంతోషకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యాదవ సమాజిక వర్గానికి ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన ప్రాధాన్యతకు దీటుగా రాష్ట్రంలోను, నియోజకవర్గంలోను వైఎస్సార్ సీపీకి ఓట్లువేసి ఎమ్మెల్యేగా కొట్టును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం మంత్రి కొట్టు సత్యనారాయణను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, పామోలు శ్రీనివాస్, బొద్దాని శ్రీనివాస్, కట్టుబోయిన నాగేశ్వరరావు, కట్టుబోయిన కృష్ణప్రసాద్, వంకా కామేశ్వరరావు, ముప్పిడి సంపత్‌కుమార్, బొద్దాని విజయలక్ష్మి, ముద్రగడ లలితకుమారి, నీలపాల రామన్న, బొట్టా నాగరాజు నియోజకవర్గంలోని యావద సోదరులు పాల్గొన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్



కక్షిదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: వచ్చేనెల 11వ తేదీన తణుకు కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించే దిశగా అధికారులంతా కృషి చేయాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అన్నారు. తణుకు కోర్టులో శనివారం నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. రాజీకాదగ్గ క్రిమినల్ కేసులతోపాటు సివిల్, ప్రీలిటిగేషన్ కేసులకు సంబంధించి ఇరుపార్టీల మధ్య రాజీ కుదిర్చి కేసులను పరిష్కరించనున్నట్లు చెప్పారు. కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం వేసవి సందర్భంగా కోర్టు ఆవరణలో తణుకు కొమ్మాయి చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులచే మెడికల్ క్యాంపు నిర్వహించి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్, గ్లూకోజ్ ప్యాకెట్స్‌ను న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులకు న్యాయమూర్తుల చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణ సత్యలత, స్పెషల్ మేజిస్ట్రేట్ పీఎస్‌పీ చిరంజీవిరావు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొండా శ్రీనివాసరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎడిటింగ్ స్పెషలిస్ట్ ఆరిమిల్లి

పేదలతో ఆప్యాయంగా మాట్లాడితే చూడలేకపోతున్న పరిస్థితి..



ఇరగవరంలో విలేకరులతో మాట్లాడుతున్న జట్టు మేస్త్రి ప్రసాద్, చిత్రంలో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: మంత్రి కారుమూరికి ఉన్న ప్రజాదరణను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకులో కుట్ర రాజకీయాలకు తెరతీశారు. తణుకులో శుక్రవారం అసెంబ్లీ అభ్యర్థిగా మంత్రి కారుమూరి నామినేషన్ వేసే క్రమంలో వచ్చిన ప్రజాదరణను చూసి ఓర్వలేనితనంతో తనకున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఎడిటింగ్ పోస్టులకు ఒడిగట్టారు. టీడీపీకి కంచుకోటలాంటి తణుకులో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పాగా వేసిన బీసీ వ్యక్తి కారుమూరిని నేరుగా ఎదుర్కొనలేక పచ్చమీడియా, పచ్చ సోషల్ మీడియాతో కట్ అండ్ పేస్ట్ వీడియోలను వదలి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తాజాగా జట్టు మేస్త్రిని రైతుగా చిత్రీకరించి మంత్రి కారుమూరిపై బురద చల్లాలని చూసిన వైనాన్ని తణుకు ప్రజానీకం చీత్కరించుకుంటున్నారు. శనివారం తణుకు నియోజకవర్గంలో మంత్రి కారుమూరి సుడిగాలి పర్యటన చేశారు. దీంతో కన్నుకుట్టిన ఆరిమిల్లి మంత్రి కారుమూరి జట్టు మేస్త్రి జి.ప్రసాద్‌తో ఆప్యాయంగా మాట్లాడిన వైనాన్ని ఎడిటింగ్ చేసి కట్ అండ్ పేస్ట్ వీడియోలు తయారు చేయించి రైతును దూషించారంటూ తన పచ్చ మీడియాలో ప్రసారం చేశారు. అసలు విషయమేమంటే ఇరగవరంలో ధాన్యాన్ని బస్తాల్లోకి ఎక్కిస్తున్న సమయంలో అటుగా వెళ్తున్న మంత్రి కారుమూరి కారు దిగి జట్టు మేస్త్రి ప్రసాద్‌ను ఆప్యాయంగా పలకరించి ఆయన పక్కనే కూర్చున్నారు. మాటల సందర్భంలో దూరంగా జరుగుతున్న ప్రసాద్‌ను దూరంగా వెళ్తా వెందుకు నేను కూడా ఒకప్పుడు రైతాంగ పనులు చేసినవాడినే దూరంగా జరగాల్సిన పనిలేదంటూ ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. అయితే అసలు ఈ వ్యవహారంలో మంత్రి కారుమూరితో మాట్లాడిన వ్యక్తి రైతు కాదని జట్టు కూలీ అని పచ్చనేతలు, పచ్చ మీడియాకు ఆలస్యంగా తెలియడంతో తలలు పట్టుకున్నారు. ఘటన అనంతరం జట్టు కూలీ ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి కారుమూరి తనను అగౌరవంగా ఏమీ మాట్లాడలేదని, ఆప్యాయంగా మాట్లాడారని,పరవాలేదని దగ్గరకు లాగారని దీనిపై లేనిపోనివి సృష్టించి నన్ను అల్లరి చేశారంటూ ఆరోపించారు.

వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం



పైడిపర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, తదితరులు

తణుకు టౌన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి విజయం ఖాయమని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. పైడిపర్రులో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తణకు ఎమ్మెల్యేగా కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, ఇండుగపల్లి బలరామకృష్ణ, కె విశ్వేశ్వరరావు, కొత్తపల్లి చరణ్, చినిమిల్లి సాంబశివరావు, డీ హేమ శ్రీలత, మోపిదేవి శ్రీను, కాసా ఏడుకొండలు, కనకరావు, నిమ్మకాయల బాలాజీ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దువ్వ, వేల్పూరు, తేతలి, ముద్దాపురం, కోనాల, కొమరవరం, మండపాక తదితర గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈడూరులో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం

అత్తిలి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, సర్పంచ్ మంతెన రామలింగరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు దారాబత్తుల రామాంజనేయులు, కంకటాల సతీష్, బుంగా పద్మారావు పాల్గొన్నారు.

MOTHER MARCELLA
ENGLISH MEDIUM SCHOOL
ATTILI - 534134, W.G.DIST., A.P.,
WANTED TEACHERS
Wanted Post Graduate and Graduate Trained Teachers for the Following Subjects
English, Social Studies, Hindi, Biology, Physics Computer Science & PET.
Contact : 94817 34620

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918
తణుకు: 90108 43311, 90100 51493
Office mail : tpgadvt@gmail.com